క్లుప్తంగా

గ్రంథాలయ వేసవి శిబిరానికి స్పందన

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరానికి మంచి స్పందన వస్తోందని డిప్యూటీ గ్రంథాలయాధికారి గజేంద్రబాబు తెలిపారు. శిక్షణలో 54 మంది పిల్లలు చేరారన్నారు. ఉదయం 9-10 గంటల వరకు పుస్తకపఠనం, కథలు అంశం, 10-11 గంటల మధ్యలో స్పోకెన్ ఇంగ్లిష్, 11-12 గంటల వరకు చెస్, క్యారమ్స్ ఆటలపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు.

ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలి



ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: విద్యుత్ బిల్లులపై విధిస్తున్న ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయం ముందు సీపీఐ నాయకులు ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ, గతంలో వాడిన విద్యుత్‌కు ప్రస్తుతం బిల్లులో అదనంగా వడ్డన వేయడం సరికాదన్నారు. బీజేపీ హయాంలో విద్యుత్ బిల్లుపై ప్రజల భారం మోపడం అలవాటుగా మారిందని విమర్శించారు. రిజర్వేషన్ వర్గాలకు ఉచితంగా ఇస్తోన్న కరెంటును ఏదో వంకలు పెట్టి వాటిని రద్దు చేయడానికి చూస్తోందన్నారు. అనంతరం ఇన్‌చార్జి ఈఈ పద్మనాభపిళ్లెక్కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజన్, గోపినాథ్, మణి, ఆర్ముగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ధ్యానజ్ఞాన సప్తాహం

బంగారుపాళెం: మండలంలోని కుప్పాళ్లపల్లెలోని బ్రహ్మర్షి పత్రీజీ పిరమిడ్ ధ్యాన ఆశ్రమంలో బుధవారం నుంచి 16వ తేదీ వరకు వారం రోజుల పాటు ధ్యానజ్ఞాన సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు శ్రీమద్భగవద్గీతపై ప్రవచన కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

వైభవంగా పుష్పపల్లకి



పుష్పపల్లకిలో స్వామివారు

బైరెడ్డిపల్లె: మండలంలోని పట్నపల్లె సమీపంలో వెలసిన కల్యాణ వెంకటరమణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి పుష్పపల్లకిని వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు



నియామక పత్రాలు చూపుతున్న వలంటీర్లు

గంగవరం: మండలంలో నూతనంగా నియమించిన గ్రామ వలంటీర్లకు నియామకపత్రాలను ఎంపీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న ఆరు పోస్టులకు ఇదివరకే దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. నూతనంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామకపత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. జెడ్పీటీసీ పార్వతి, ఎంపీడీఓ శివప్రసాద్, ఎంపీటీసీ లేఖ్య, నేతలు చంద్రప్ప పాల్గొన్నారు.

చిదా స్పిన్నింగ్ మిల్లు కార్మికుల ధర్నా

పుత్తూరు రూరల్: పుత్తూరు చిదా స్పిన్నింగ్ మిల్లును అర్ధాంతరంగా మూసివేయడాన్ని నిరసిస్తూ మంగళవారం కార్మికులు మిల్లు ఎదుట ధర్నా చేశారు. సీఐటీయూ యూనియన్ నాయకులు బాబు మాట్లాడుతూ, 2022 ఫిబ్రవరిలో లేబర్ డిపార్ట్‌మెంట్ సమక్షంలో కార్మిక సంఘ నాయకులు, యాజమాన్యం మధ్య కుదిరిన వేతన ఒప్పందం ప్రకారం నాలుగేళ్ల పాటు మిల్లును యథావిధిగా నడపాలని డిమాండ్ చేశారు. కానీ మిల్లు యాజమాన్యం ఏకపక్ష నిర్ణయంతో మిల్లు మూసివేయడంతో 171 మంది రెగ్యులర్ కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 250 మంది తాత్కాలిక మహిళా కార్మికులు సైతం తీవ్రంగా నష్టపోయారన్నారు. కార్మిక సంఘాల మధ్య చిచ్చు పెట్టి యాజమాన్యం పబ్బం గడుపుకోవాలని చూస్తోందని ఆరోపించారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై తిరుపతి కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు రాజేంద్ర, మనోహర్, కాటయ్య, సీఐటీయూ యూనియన్ నాయకులు బాబు, టీఎన్‌టీయూసీ నాయకులు ఏలుమలైరెడ్డి, సమాచార హక్కుల వేదిక కార్యదర్శి మురగారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చాం
- వచ్చే ఎన్నికల్లో మరోమారు జగనన్నను సీఎంను చేసుకుందాం
- ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



ఇరువారంపల్లెలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

ఐరాల: 'అయ్యా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాకు పెద్ద కొడుకులా ఆదుకుంటున్నాడు.. ఒకటో తేదీనే ఉదయాన్నే ఇంటి తలుపు తట్టి గ్రామ వలంటీర్ వచ్చి ఫించన్ డబ్బులు ఇస్తుండయ్యా.. ప్రతి నెలా రేషన్ బండి ఇంటి దగ్గరకే వచ్చి నాణ్యమైన బియ్యం ఇస్తున్నాడయ్యా.. ఒక కొడుకు చేయాల్సిన పనులను సీఎం జగనయ్య చేస్తున్నాడు' అని పలువురు వృద్ధులు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఎదుట ఆనందాన్ని పంచుకున్నారు. మంగళవారం మండలంలోని ఇరువారంపల్లె సచివాలయ పరిధిలోని ఇరువారంపల్లె, ఇరువారంపల్లె దళితవాడ, కలికిరిపల్లె, కలికిరిపల్లె దళితవాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 400 కుటుంబాల వారిని కలిసి పలకరించారు. తొలుత కలికిరిపల్లె దళితవాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలు పొందిన వివిధ పథకాల లబ్ధిని బుక్‌లెట్‌ను ఇచ్చి వివరించారు. ఆయా గ్రామస్తులు నివేదించిన సమస్యలను విని, అధికారులు వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా పేదల కష్టాలను తెలుసుకుని వారి సంక్షేమానికి నవరత్నాల పథకాల ద్వారా పథకాలు అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రజా సంక్షేమమే సీఎం జగనన్న లక్ష్యమని, పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చామని, వచ్చే ఎన్నికల్లో మరోమారు జగనన్నను సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు సూచించారు. ఇరువారంపల్లె సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, ఎంపీపీ మోహన్, కో-ఆప్షన్ మెంబర్ హారూన్, పార్టీ నేతలు గణేష్‌రెడ్డి, ముదిగోళం సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, రాము, ప్రసాద్, ధనచంద్రరెడ్డి, తహసీల్దార్ సుశీలమ్మ, ఎంపీడీఓ నిర్మలాదేవి పాల్గొన్నారు.

నేడు పాలకల-1లో గడప గడపకు..

ఐరాల: మండలంలోని పాలకల-1 సచివాలయ పరిధిలో బుధవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నిర్మలాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పాల్గొని ప్రజాసమస్యలు తెలుసుకుంటారని చెప్పారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలని ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'



బంగారుపాళెంలో జగనన్నకు చెబుదాం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

బంగారుపాళెం: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని డీఎల్‌డీఓ రూపాదేవి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యలపై ×జగనన్నతో చెబుదాం॰ ప్రత్యేక్ష ప్రసార కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఆమె కలసి వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వినతులను పరిష్కరించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అందుకోసం 1902 టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే ఈ టోల్ ఫ్రీ నంబరు ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, ఎస్‌ఐ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'అర్జీదారులకు సంతృప్తి కలిగేలా సేవలు'

గుడిపాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్, ఎంపీడీఓ ఉపేంద్ర, ఎస్‌ఐ రాజశేఖర్, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డితో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. విజయవాడ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మార్గదర్శనం చేశారు. ఎలాంటి సమస్య పరిష్కారానికైనా 1902కు కాల్ చేయవచ్చన్నారు. సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు అర్జీదారునికి సంతృప్తి కలిగేలా కృషి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

చిత్తూరు రూరల్: జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ రాఘవేంద్రవర్మ అన్నారు. చిత్తూరులోని తన కార్యాలయంలో మంగళవారం టీవీలో ప్రత్యక్ష ప్రసారమైన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎంపీడీఓ, జెడ్పీటీసీ సభ్యుడు ఎంఎస్ బాబునాయుడు, సీఐ భాస్కర్, ఎస్‌ఐలు వెంకటసుబ్బమ్మ, ఉమామహేశ్వర్, ప్రసాద్ సీఎం సందేశాన్ని వీక్షించారు. తరువాత ఎంపీడీఓ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు.



గుడిపాలలో..



చిత్తూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో..

పానాటూరులో 'ఫ్యామిలీ డాక్టర్'



గుడిపాల : తఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత

గుడిపాల: మండలంలోని పానాటూరులో మంగళవారం బొమ్మసముద్రం పీహెచ్‌సీ వైద్యాధికారి రష్మిత ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలతో పాటు మంచం పట్టిన రోగులు, బీపీ, షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. ఇకపై గ్రామాల్లోనే అందరికీ వైద్యసేవలు అందిస్తామన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శివగామి, ప్రియాంక, మణిమేఖల, భారతి పాల్గొన్నారు.

వంద రోజులు 'ఉపాధి' కల్పించాలి



దిగువమాసాపల్లెలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ గంగాభవాని

-డ్వామా పీడీ గంగా భవాని

చిత్తూరు రూరల్: ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కల్పించాలని డ్వామా పీడీ గంగా భవాని ఆదేశించారు. చిత్తూరు మండలం దిగువమాసాపల్లె, ముత్తుకూరు ప్రాంతాల్లో చేస్తున్న ఉపాధి పనులను ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూలీల పని వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. మస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. కూలీల వేతనాలపై మాట్లాడారు. రోజు వారీ వేతనం రూ. 257 నుంచి రూ. 272ల వరకు పెంచామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ చిన్న రెడ్డమ్మ, సిబ్బంది నాగర్జున, దేవరాజులునాయుడు, ఈశ్వరమ్మ, బాలకృష్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేడే పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ టెస్ట్

పలమనేరు: పట్టణంలో నేడు పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష జరగనుంది. పట్టణంలోని కోర్టు పక్కన మహిళా పాలిటెక్నిక్, గుడియాత్తం రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పట్టణంలోని బాలికోన్నత పాఠశాల, మదనపల్లి రోడ్డులోని మదర్‌థెరీసా ఇంజినీరింగ్ కళాశాల సెంటర్లలో పరీక్ష జరగనుందని పాలిసెట్ కోఆర్డినేటర్ మహమూద్ మంగళవారం తెలిపారు. ఈ పరీక్షకు రెండు వేలమంది హాజరుకానున్నట్టు పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లను చేపట్టినట్టు పేర్కొన్నారు. పరీక్ష నేటి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటదాకా ఉంటుందన్నారు. అయితే విద్యార్థులు గంట ముందు గా సంబంధిత సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.

టీబీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ



పలమనేరులో..

పలమనేరు: టీబీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం స్థానిక పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మంగళవారం జరిగింది. వీరికి ఆరునెలల పాటు పౌష్టికాహారాన్ని అందించే క్రమంలో భాగంగా కందిపప్పు, గోధుమపిండి, శనగలు, కోడిగ్రుడ్లను అందజేశారు. దీంతో పాటు గొడుగులు, టర్కీ టవళ్లు, నీటి క్యాన్లను సైతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు సీతారామయ్య, శేగు నరసింహులు శెట్టి, నాగరాజు, పీపీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం పిళ్లై, పోలీసు నరసింహులు, ఎన్జీఓ అధ్యక్షుడు ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: మండలంలో టీబీ బాధితులకు పలమనేరు పరిరక్షణ ఆధ్వర్యంలో పోషకాహారాన్ని మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేషు రాఘవయ్య, ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి పాల్గొన్నారు.

గంగమ్మకు పసుపు నీళ్లతో అభిషేకం



కలశాలతో ప్రదర్శనగా వస్తున్న మహిళలు

పలమనేరు: ఈనెల 14 నుంచి జరగనున్న పలమనేరు గంగమ్మ జాతర సందర్భంగా పట్టణంలోని గాండ్ల కులస్థులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు మంగళవారం జరిగాయి. స్థానిక పాతపేట వేణుగోపాలస్వామి ఆలయం నుంచి పెద్దసంఖ్యలో మహిళలు పసుపునీళ్ల కలశాలను తీసుకుని ప్రదర్శనగా మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ భక్తిశ్రద్ధలతో మారెమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ఆపై గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. కలశాలలో తెచ్చిన పసుపునీళ్లతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గాండ్ల కుల సంఘ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గాండ్ల సంఘ జిల్లా అధ్యక్షుడు భూపేష్ గోపీనాథ్, స్థానిక సంఘ అధ్యక్షుడు ఆర్ రాజేంద్రన్, కుట్టి, కోదండరామయ్య, టీకే షణ్ముగం, ఆలయ చైర్మన్ కండల నరేష్ పాల్గొన్నారు.

డెయిరీ ఆవరణలో పిచ్చిమొక్కల తొలగింపు



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ

చిత్తూరు అర్బన్: నగరంలోని విజయ డెయిరీ ఆవరణలో చేస్తున్న శుభ్రత పనులను మంగళవారం నగర కమిషనర్ జె.అరుణ పరిశీలించారు. ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు డైరీ ఆవరణ, లోపలి రహదారుల్లో పిచ్చి మొక్కలు, ముళ్లకంపలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటి తొలగింపు పనులు వారం రోజులుగా జేసీబీలతో చేస్తున్నారు. ప్రధాన భవనాలు, దారులను శుభ్రం చేసే పనులను కమిషనర్ పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం కమిషనర్ డెయిరీ ఎదురుగా మురుగు నీటి కాలువను పరిశీలించారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లోకనాథం, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిశారు



కలెక్టర్ కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంపీ రెడ్డెప్ప



కలెక్టర్ కు పుష్పగుచ్ఛం ఇస్తున్న శైలజ

పలువురు ప్రజాప్రతినిధులు మంగళవారం కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ రెడ్డెప్ప, డీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ, మహిళా-శిశు సంక్షేమ శాఖ రాయలసీమ జోన్ చైర్‌పర్సన్ శైలజ తదితరులు కలెక్టర్‌తో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు, పలు సమస్యలపై కలెక్టర్‌తో వారు చర్చించారు.

- చిత్తూరు కలెక్టరేట్

ఘనంగా గంగమ్మ జాతర



పురవీధుల్లో దర్శనమిస్తున్న ముత్యాలమ్మ



తిరుపతి గంగమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

యాదమరి: మండలంలోని పెరుమాళ్లపల్లెలో తిరుపతి గంగమ్మ జాతరను గ్రామస్తులు, భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం వేకువజామున పుర వీధుల్లో ముత్యాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారి విశ్వరూపం ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారికి అంబలి పోసి, పొంగళ్లు పెట్టి నైవేద్యంగా సమర్పించారు. రాత్రి అమ్మవారికి పిండిదీపాలతో ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం అమ్మవారి నిమజ్జన కార్యక్రమం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గర్భిణులకు వైద్యసేవలు



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ ప్రియాంక

పూతలపట్టు: గర్భిణులు అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. ప్రతి నెల 9వ తేదీ ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అందులో భాగంగా మంగళవారం 52 మంది గర్భిణులకు వైద్యసేవలు అందించినట్లు చెప్పారు. అనంతరం గర్భిణులకు హిమోగ్లోబిన్, షుగర్, బీపీ పరీక్షలు చేసి, ఐరన్, ఫోలిక్ యాసిడ్, క్యాల్షియం మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్, హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి, వినిషా, నిహారిక, అశ్విని, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి: గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని వైద్యాధికారులు అనిల్‌కుమార్ నాయక్, సురేఖ సూచించారు. మంగళవారం మండలంలోని యాదమరి ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు రక్త పరీక్షలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణులకు అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని, అలాగే నెలవారీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఐరాలలో..

ఐరాల: మండలంలోని పాలకల-2లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ 104 వైద్య శిబిరంలో 135 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఇళ్ల వద్దకే వెళ్లి వైద్యం అందించారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: గర్భిణులు ప్రతి నెలా తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 47 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు



యాదమరి ప్రభుత్వాస్పత్రిలో..



ఐరాల: గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్



కె.పట్నంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి వినయ్‌కుమార్

సంతపేటలో జాతర చాటింపు



సంత పేటలో చాటింపు వేస్తున్న దృశ్యం

చిత్తూరు రూరల్: సంతపేట గంగ జాతరలో భాగంగా మంగళవారం రాత్రి జాతర చాటింపు వేశారు. జాతర కమిటీ చైర్మన్ భూపేష్ గోపీనాథ్ ఆధ్వర్యంలో చవటపల్లె దుర్గమ్మ గుడిలో పూజలు చేసి చాటింపు ప్రారంభించారు. స్థానికులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు .